
అనుదినం జనస్వరం www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
గురువారం 06 జూలై 2023

తెగిన అంకుసాపూర్ వంతెన

కాగజ్‌నగర్ రూరల్ : కాగజ్‌నగర్ – వాంకిడి మధ్యలో అంకుసాపూర్ బ్రిడ్జి వద్ద గ్రామస్తులు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక వంతెన ఇటీవలి వర్షాలకు వచ్చిన వరదనీటికి కొట్టుకుపోయింది. బ్రిడ్జి నిర్మాణ చేపట్టకపోవడంతో గ్రామస్తులే చందాలు వేసి మొరంతో తాత్కాలికంగా రాకపోకలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆర్అండ్‌బీ శాఖ నిద్రమత్తు వీడడం లేదు. తమ గోడును ఆర్అండ్‌బీ అధికారులుగానీ, ఏ ప్రభుత్వాలు, ఏ ప్రజా ప్రతినిధులు సైతం పట్టించుకోవడం లేదని, తామే రోడ్డు నిర్మించుకోవాల్సి వచ్చిందని చోర్పల్లి, నందుపా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాత్కాలిక వంతెన కోతకు గురికావడంతో ప్రస్తుతం కాగజ్‌నగర్ నుంచి వాంకిడి వెళ్లేవారు ఆసిఫాబాద్ మీదుగా అదనపు ప్రయాణం చేయాల్సి వస్తోంది.



రీడింగ్ రూమ్ పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-ముథోల్

ఎంపీడీవో కార్యాలయ సమీపంలో పాత ఐకెపి భవనంలో నిరుద్యోగ యువత కొరకు ఏర్పాటు చేసిన రీడింగ్ రూమ్‌ను బుధవారం కలెక్టర్ వరుణ్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రీడింగ్ రూమ్‌ను పరిశీలించి పలు వివరాలను ఎంపీడీవో సురేష్ బాబును అడిగి తెలుసుకున్నారు. రీడింగ్ రూమ్‌లో మరిన్ని పెయింటింగ్స్ వేయాలని సూచించారు. రీడింగ్ రూమ్‌కు అవసరమైన ఫర్నీచర్‌ను త్వరలోనే అందిస్తామని చెప్పారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో సురేష్ బాబు, ఎంఈఓ మైసాజీ, ఏపీఓ శిరీష ఉన్నారు.

పంచాయతీ కార్మికుల సమ్మె సైరన్..!

- వేతనం పెంచాలి..పర్మినెంట్ చేయాలి
- నేటి నుంచి విధులు బహిష్కరించనున్న పంచాయతీ కార్మికులు
- ప్రభుత్వం దిగొచ్చే వరకు పోరాడుతామని స్పష్టీకరణ
- పల్లెల్లో నిలిచిపోనున్న పారిశుధ్య పనులు

పంచాయతీ మల్టిపర్పస్ కార్మికులు సమ్మె సైరన్ మోగించారు. అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం నుంచి సమ్మెబాట పట్టనున్నారు. వేతనం పెంచాలని..పర్మినెంట్ చేయడంతో పాటు మల్టిపర్పస్ విధానాన్ని ఎత్తివేయాలని స్పష్టం చేస్తున్నారు.ఉమ్మడి జిల్లావ్యాప్తంగా విధులు బహిష్కరించి నిరసన తెలుపనున్నారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ అనుబంధం)ఆధ్వర్యంలో కార్మికులు నిరవధిక సమ్మెకు సిద్ధమయ్యారు. తమ డిమాండ్లు నెరవేర్చాలని ఇది వరకే పలుమార్లు నిరసన కార్యక్రమాలు చేపట్టినా ఫలితం లేకపోవడంతో సమ్మెకు వెళ్లాలని నిర్ణయించినట్లు సంఘం నాయకులు చెబుతున్నారు. ప్రభుత్వం కార్మికులతో వెట్టిచాకిరి చేయిసూ శ్రమ దోపిడికి పాల్పడుతోందని పేర్కొంటున్నారు. ప్రభుత్వం దిగిచ్చే వరకు కొనసాగిస్తామని స్పష్టం చేస్తున్నారు. వీరి సమ్మెతో పంచాయతీల్లో రోజువారీ పారిశుధ్య పనులకు ఆటంకం ఏర్పడనుంది.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

పల్లెల పరిశుభ్రతకు పాటుపడుతున్న పంచాయతీ పారిశుధ్య కార్మికులు(మల్టిపర్పస్ వర్కర్లు)పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తోంది. గ్రామాల్లో అన్ని రకాల పనులు చేపడుతున్న కార్మికులకు అతి తక్కువ వేతనాలు అందజేస్తూ అధిక పనిభారం మోపుతోంది. పల్లెల్లో పారిశుధ్య లోపాన్ని అధిగమించేందుకు ప్రభుత్వం 2020లో గ్రామాల్లో మల్టిపర్పస్ వర్కర్లను నియమించింది. ఆయా గ్రామాల జనాభా ప్రకారం ఇద్దరి నుంచి నలుగురి వరకు ఒక్కో గ్రామంలో నియమించింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 2500మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నారు. వీరితో రోజు తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు వివిధ రకాల పనులు చేయిస్తోంది. మురుగుకాల్వలు, రోడ్లు శుభ్రం చేయడం, ఇంటింటి చెత్త సేకరణ, డంపింగ్‌యార్డు నిర్వహణ, తడి,పొడి చెత్తను వేరుచేయడం, హరితహారం మొక్కలకు నీళ్ల పోయడంతో పాటు పల్లెప్రగతిలో భాగంగా చేపడుతున్న అన్ని పనుల్లో వీరిని భాగస్వామ్యం చేస్తోంది. పని ఒత్తిడి కారణంగా అనేక మంది కార్మికులు అనారోగ్యం బారినపడుతున్నారు.

వేతనం పెంచాలి..పర్మినెంట్ చేయాలి

పంచాయతీ మల్టిపర్పస్ కార్మికులకు ప్రభుత్వం ప్రస్తుతం నెలకు రూ.8500 వేతనం అందజేస్తోంది.ఇటీవలి కార్మిక దినోత్సవం సందర్భంగా రూ.వెయ్యి పెంచింది. కానీ ఇది ఇప్పటి వరకు అమలు కాలేదు. ఇలా వేతనం తక్కువ..పనిభారం ఎక్కువ కావడంతో కార్మికులు, వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. మల్టిపర్పస్ విధానాన్ని రద్దు చేయడంతో పాటు పీఆర్‌సీలో నిర్ణయించిన ప్రకారం రూ.19వేలకు వేతనం పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని స్పష్టం చేస్తున్నారు. కారోబార్, బిల్‌కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా నియమించాలని, ఆదాయం ఉన్న పంచాయతీల్లో వేతనాలు పెంపునకు అనుమతించాలని, విధి నిర్వహణలో మరణించిన కార్మికులు కుటుంబాలకు రూ.10లక్షల నష్ట పరిహారాన్ని అందించాలని, 8గంటల పనిదినాలను అమలు చేయాలని, వారంతపు, పండగ, జాతీయ ఆర్జిత సెలవులను అమలు చేయాలని, కేంద్రం తీసుకొచ్చిన లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వీటితో పాటు పలు రకాల సమస్యలను పరిష్కరించాలని చెబుతున్నారు. ప్రభుత్వం స్పందించి పరిష్కరించే వరకు నిరసన బాట వీడబోమని స్పష్టం చేస్తున్నారు.



ప్రభుత్వం డిమాండ్లు నెరవేర్చాలి : బొజ్జ ఆశన్న, గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్, జిల్లా కార్యదర్శి

పంచాయతీ మల్టిపర్పస్ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. వేతనాల పెంపుతో పాటు పర్మినెంట్ చేయాలి.ప్రభుత్వం గ్రామాల్లో అన్ని రకాల పనులు చేయిస్తూ వెట్టిచాకిరి చేయిస్తోంది. ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకెళ్లినా పరిష్కారం కావడం లేదు. అందుకే సమ్మెకు వెళ్లాలని నిర్ణయించాం. వీరి డిమాండ్లన్నింటిపై ప్రభుత్వం దృష్టిసారించి పరిష్కరించాలి. సర్కారు స్పందించే వరకు సమ్మె కొనసాగిస్తాం.



తెలంగాణ ముఖ్యమంత్రిని మరిచిపోవద్దు

- పోడు భూముల పట్టాల ఘనత సీఎం కేసీఆర్‌దే
- త్వరలో బీసీలకు పోడు భూముల పట్టాలు
- సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



నవతెలంగాణ - బెజ్జూర్

తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును మరిచిపోవద్దని, పోడు భూములకు పట్టాలిచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. బుధవారం ఎస్వీ ఫంక్షన్ హాలులో పోడు భూములకు పట్టాలను గిరిజన రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు భూముల కోసం తన కుటుంబం జైలుకెళ్లిందని, గతంలో కూడా పట్టాలిచ్చానని, అర్హులైన వారందరికీ తప్పనిసరిగా మళ్లీ పట్టాలు అందజేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దయామయుడన్నారు. మండలంలో 1297 మంది పోడు రైతులకు 5500 ఎకరాలకు పట్టాలు అందజేశామన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వమే రైతుబీమా, రైతుబంధు పథకాలను ప్రవేశపెట్టిందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. త్వరలో అర్హులైన బీసీలకు పట్టాలు అందజేస్తామన్నారు. విద్య, రవాణా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు కోంద్ర జగ్గాగౌడ్, జెడ్పీటీసీ పుష్పలత, తహసీల్దార్ శ్రీపాల్, ఎంపీడీఓ మాధవి, ఎంపీఓ రమేష్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు బషరత్‌ఖాన్, ఎంపీటీసీలు గురిజాల వెంకన్న, లంగారి శ్రీనివాస్, సర్పంచ్‌లు శారద, రవి, హనుమంతు, నాయకులు రామకృష్ణ, వెంకన్న, సకారాం, నరేందర్‌గౌడ్, జావిద్ అలీ, జావిద్ హుస్సేన్, మహేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చింతలమానేపల్లి : మండలంలోని బాలాజీ అనుకోడ రైతు వేదికలో బుధవారం ఎమ్మెల్యే కోనప్ప, కలెక్టర్ హేమంత్ పోడు రైతులకు 617 పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోడు పట్టాలకు అర్హులైన లబ్ధిదారులకు ఇప్పటికే రైతుబంధు నిధులు బ్యాంక్ ఖాతాల్లో జమయ్యాయని తెలిపారు. ఏండ్ల తరబడి పోడు చేసుకుంటున్న రైతులకు 11 లక్షల ఎకరాలకు పట్టాలు ఇచ్చిన ఘనత కెసిఆర్‌దేనని తెలిపారు. దశలవారీగా పోడు రైతుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కలెక్టర్ హేమంత్ బోర్కడే మట్లాడుతూ పోడు పట్టాలకు సర్వేలు చేస్తూ సంవత్సరం నుండి అధికారులు ఎంతో కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జగ్గాగౌడ్, ఎంపీపీ డుబ్బుల నానయ్య, జడ్పిటిసి డుబ్బుల శ్రీదేవి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు బింకరి నారాయణ, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ నాజీమ్ హుస్సేన్, తహసీల్దార్ మస్కుర్ అలీ, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, మండల ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్ : మండల కేంద్రంలోని రైతువేదికలో పోడు పట్టాలను బుధవారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లా నుండే పోడు పట్టాలు పంపిణీ చేశారని, రాబోయే రోజుల్లో గిరిజనేతరులకు కూడా పోడు పట్టాలు అందించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. అర్హత ఉండి పట్టాలు రాని రైతులు ఎవరైనా ఉంటే సర్వే చేయించి ఇస్తామన్నారు. దహెగాం, పెంచికల్‌పేట్ మండల ఏర్పాటుతో పాటు పెంచికల్‌పేట్ మధ్యగల పెద్దవాగు వంతెన నిర్మాణం, కేజీబీవీ నూతన పాఠశాల భవనాలను ఏర్పాటు చేశామని, త్వరలో ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత కార్యాలయం ఏర్పాటు చేసేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో 11 లక్షల ఎకరాలకు పోడు భూములకు పట్టాలిచ్చిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు జగ్గాగౌడ్, సర్పంచ్‌లు సంజీవ్, సుధాకర్, శ్రీనివాస్, రాజన్న, ఈశ్వరి, ఎంపీటీసీ దూగుంట రాజన్న, మండల కోఆప్షన్ సభ్యుడు సాజిద్, తహసీల్దార్ సరిత, ఎంపీడీఓ గంగాసింగ్, ఏట రాజుల నాయుడు, బీఆర్ఎస్ నాయకులు, పోడు రైతులు పాల్గొన్నారు.





చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నార్నూర్

త్వరలో హైదరాబాద్‌లో జరిగే ఎమ్మార్పీఎస్ మహా సభను విజయవంతం చేయాలని నాయకులు నవీన్ అన్నారు. బుధవారం గుంజాల గ్రామ కమిటీల నిర్మాణంలో భాగంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చిప్పకుర్తి సాంబయ్య, అరకిల్ల శంకర్, బాపురావు అధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామ అధ్యక్షుడిగా అరికిల్ల కేశవ్, ఉపాధ్యక్షులుగా చిప్పకుర్తి విజయ్, దశరథ్, కార్యదర్శిగా గైక్వాడ్ గజానంద్‌ను ఎన్నుకున్నారు.

కార్యక్రమంలో ఉట్నూర్ ఇంద్రవెల్లి నార్నూర్ గాదిగూడ మండలాల ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జీలు ఉన్నారు.

వ్యాధులు దరిచేరకుండా చూసుకోవాలి



నవతెలంగాణ-నస్పూర్

ప్రతి ఒక్కరూ స్వీయ పరిశుభ్రత పాటిస్తూ వ్యాధులను దరిచేరకుండా చూసుకోవాలని సింగరేణి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకనాథ్‌రెడ్డి అన్నారు. శ్రీరాంపూర్ ఉపరితల గనిలో బుధవారం ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, దోమలను నిల్వ ఉండకుండా చూసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ సొంత వైద్యం మానుకొని, కొద్దిపాటి అనారోగ్యంగా అనిపించినా వెంటనే డాక్టర్ని సంప్రదించి తగు వైద్య పరీక్షలు చేసుకొని చికిత్స తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే వైద్య పరంగా ఎలాంటి సందేహాలు ఉన్న వెంటనే దగ్గరలో ఉన్న డిస్పెన్సరీని సందర్శించి తగు వైద్య సలహాలు పొందాలని తెలిపారు. అనంతరం శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్ట్‌లో వృత్తిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఈపి ఆపరేటర్ బొంకురి సత్యనారాయణ, ఎంబడి సుభాష్‌ను కాలరీ మేనేజర్ సుధీర్ జక్కులవార్ అభినందనలు తెలియజేసి, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రక్షణ అధికారి శ్రీనివాస్, అధికారుల సంఘం గని ప్రతినిధి శ్యాంసుందర్‌రావు, సంక్షేమ అధికారి బొంగోని శంకర్ పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ



నవతెలంగాణ - దహెగాం

మండలంలోని హత్తిని గ్రామంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు జన్మదినం సందర్భంగా పాల్వాయి అభిమానులు విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం కానుగ చెట్లను నాటారు. కార్యక్రమంలో శేగం రాకేష్, సురువు శంకర్‌గౌడ్, మారం శ్రీకాంత్, సముద్రాల వినోద్‌కుమార్, శేగం సతీష్, బొల్లంపల్లి హరీష్‌గౌడ్, మారం సాయికిరణ్, అల్లి సాగర్, బండారి ప్రణయ్, మారం నవీన్, సురువు అరవింద్, బండి సాయి, రాజ్‌గౌడ్, మారం విష్ణు, సాయి, శివప్రసాద్, భీమేష్, మల్లేష్, ముత్తయ్య, మారయ్య పాల్గొన్నారు.

ఉదారత చాటిన జాన్సన్ నాయక్



నవతెలంగాణ-ఖానాపూర్‌రూరల్

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులకు సొంత డబ్బులు వెచ్చించి ఆర్టీసీ బస్సు పాసులను విద్యార్థులకు ఇప్పించి జాన్సన్ నాయక్ తన ఉదారత చాటుకున్నారు. బుధవారం విద్యార్థులకు బస్సు పాసులను అందజేయడంతో పలువురు అభినందించారు. అలాగే స్థానిక బాలికల పాఠశాలలో విద్యార్థినులకు తాగునీటి సౌకర్యం లేదని తెలుసుకొని వెంటనే మినరల్ వాటర్ బాటిళ్లను స్వచ్ఛందంగా అందజేశారు.

సింగరేణి కార్మిక బిడ్డల సంఘం ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-మందమర్రి

సింగరేణి కార్మిక బిడ్డల సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి సంఘ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసుకుని ఒకరికొకరు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆనాడు సింగరేణి కారుణ్య నియామకాల కోసం సంఘ నాయకులు పోరాడిన విషయాలను గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా ఇప్పుడు ఉద్యోగాలు చేస్తున్న ప్రతి ఒక్కరు పోరాట స్ఫూర్తిని అవలంబించుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణకి తలమానికమైన సింగరేణి సైతం స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మిక బిడ్డల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోళ్ల నరేష్, జిల్లా అధ్యక్షులు దూట లింగస్వామి, మందమర్రి ఏరియా అధ్యక్షులు పిట్టా సతీష్, జిల్లా నాయకులు సొల్లు శ్రీనివాస్, అరుణ్, సంఘాల నాయకులు గజ్జల్లి లక్ష్మణ్, దాసరి రామన్న, కోడెమ్ శ్రీనివాస్, పైడిమల్ల నర్సింగ్, నీలం శ్రీనివాస్, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

వర్షావాత్ ప్రారంభం

వాంకిడి: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ప్రతి సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా వర్షావాత్(బుద్ధుడి గ్రంథపఠనం) కొనసాగిస్తామని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఉప్రె జయరాం, విజయ్, శ్యాంరావు తెలిపారు. ఇందులో భాగంగానే జశ్వంత్ బుద్ధవిహార్‌లో ప్రతిరోజు సాయంత్రం వర్షావాత్ కార్యక్రమాన్ని కొనసాగించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు హాజరై గ్రంథపఠనం చేయాలని, ఇది నెల రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు.

జీఎంలతో సింగరేణి సీఎండీ వీడియో కాన్ఫరెన్స్



నవతెలంగాణ - రెబ్బెన

ఈ ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ చేపట్టిన మూడు కొత్త ఓపెన్‌కాస్టు గనుల్లో ఈ ఏడాది డిసెంబర్ నుండే బొగ్గు ఉత్పత్తి ప్రారంభించాలని, ఈ గనుల నుండి కనీసం 10 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని సింగరేణి సీఎండీ ఎన్.శ్రీధర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ సింగరేణి భవనంలో బుధవారం సింగరేణి చేపట్టే కొత్త గనులపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఈ ఏడాది కొత్తగా ప్రారంభించదలచిన వీకే కోల్‌మైన్స్(కొత్తగూడెం), రోంపేడ్ ఓపెన్‌కాస్టు గని(ఇల్లందు), గోలేటి ఓపెన్‌కాస్టు గని(బెల్లంపల్లి) గనులకు సంబంధించిన ఇంకా మిగిలివున్న అటవీ శాఖ అనుమతులను తక్షణమే పొందేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనుమతులు సాధించిన వెంటనే డిసెంబర్ నెల నుండి ఈ గనుల నుండి బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించాలన్నారు. గోలేటి ఓపెన్‌కాస్టు వార్షిక ఉత్పత్తి లక్ష్యం 35లక్షలు అయినప్పటికీ ఈ ఏడాది కనీసం 5 లక్షల టన్నుల బొగ్గును సాధించాలనే లక్ష్యాలను నిర్దేశించారు. ఈ ఏడాదికి సింగరేణి సంస్థ నిర్దేశించుకున్న 750 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించాలంటే కొత్త గనుల నుండి ఉత్పత్తి సాధించడం తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరం 2024-25లో రామగుండం కోల్‌మైన్స్‌ను ఎంవీకే ఓపెన్‌కాస్టు గని, మరో రెండు ప్రతిపాదిత ఓపెన్‌కాస్టు గనులకు సంబంధించిన అనుమతులను సాధించేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా జీఎం జి దేవేందర్, ఎస్ఓటు జీఎం మచ్చగిరి నరేందర్, పీఓ ఉమాకాంత్, డీజీఎం ఎఫ్అండ్ఏ రామారావు, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్ బెహెర పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య చికిత్సలు అందించాలి

- ఐటీడీఏ పీఓ చాహత్ బాజ్‌పాయ్



నవతెలంగాణ-ఉట్నూర్

ప్రభుత్వ ఆసుపత్రులలో గిరిజన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఐటీడీఏ పీఓ చాహత్ బాజ్‌పాయ్ డాక్టర్లను ఆదేశించారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రిని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని జనరల్ వార్డు, డయాలసిస్ కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై వైద్యులను, రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పీఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శస్త్ర చికిత్సలు, సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని సూచించారు. రోగులకు వైద్య చికిత్సలు అందించడంలో ఎలాంటి ఇబ్బందులకు గురిచేయవద్దని వైద్య సిబ్బందికి సూచించారు. వైద్య చికిత్సలు అందించడంలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ ఉపేందర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ - దహెగాం

మండలంలోని లగ్గాం గ్రామంలో అమ్మానాన్నలను పోగొట్టుకొని అనాథులుగా మారిన పిల్లల చదువు కోసం స్వేరోస్ ఆధ్వర్యంలో బుధవారం స్వేరో జాడే చంద్రశేఖర్ రూ.35వేల ఆర్థిక సాయం అందజేశారు. బాలాజీ అనకోడ గ్రామంలో చంద్రశేఖర్ జాడే స్వేరో(అమెరికన్ ఫ్లోరిడా ఎన్ఆర్ఐ) పేద కుటుంబంలో పుట్టి పెరిగి అమెరికాలో ఉన్నతమైన ఉద్యోగం చేస్తూ ఈ ప్రాంత పేద కుటుంబాలకు సాయం చేయాలనే ఉద్దేశంతో చేయూతనందిస్తున్నారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ స్థాపించిన స్వేరోస్ నెట్వర్క్‌లో భాగంగా పేబ్యాక్‌టు సొసైటీలో భాగంగా నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసినట్లు స్వేరో నెట్‌వర్క్ సభ్యులు తెలిపారు. రెక్కాడితే గానీ పూట గడవని నిరుపేద కుటుంబాలకు వారి భవిష్యత్తు కోసం పాటుపడుతూ స్వేరో నెట్‌వర్క్ ఎన్నో మార్గాల్లో చేయూతనందిస్తోంది. కార్యక్రమంలో స్వేరోలు రాంటెంకి నవీన్, దుర్గం గౌతమ్, డోంగ్రి సురేష్, దుర్గం దేవదాస్, కొండగుర్ల మహేందర్, ఆనంద్‌రావ్, ఖాదర్ పాల్గొన్నారు.

గుండెపోటుతో డిప్యూటీ తహసీల్దార్ హఠాన్మరణం

ముథోల్: తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ మహమ్మద్ అబ్దుల్ ఆసిఫ్(50)గుండెపోటుతో బుధవారం మృతి చెందాడు. అద్దె ఇంట్లో ఉంటున్న డిప్యూటీ తహసీల్దార్ ఉదయం నిద్ర లేవలేక పోవడంతో గమనించిన ఇంటి యజమాని రెవెన్యూ సిబ్బందికి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. రెవెన్యూ సిబ్బంది, పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి గుండెపోటుతో మృతి చెందినట్లు నిర్ధారించారు .ఈ విషయం తెలుసుకున్న కలెక్టర్ వరుణ్‌రెడ్డి, ఆర్డీవో రవికుమార్ వెంటనే ముథోల్ వచ్చారు. మృతదేహానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. అలాగే రాజకీయ నాయకులు, అధికారులు సందర్శించి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. సౌమ్యునిగా ఉంటూ ప్రజల మన్ననలు పొందిన ఆయన మృతితో సిబ్బంది శోకసంద్రంలో మునిగిపోయారు. ఈయన స్వస్థలం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని విద్యానగర్. 2022లో ముథోల్‌కు బదిలీపై వచ్చారు. మృతదేహాన్ని స్వస్థలానికి పంపించేందుకు తహసీల్దార్ తుకారాం, తానూర్ తహసీల్దార్ వెంకటరమణ, ఆర్ఐ నారాయణ ఏర్పాట్లు చేశారు.

ఉత్తమ ఆర్టీసీ రీజియన్‌గా ఆదిలాబాద్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



పండుగ స్పెషల్ చాలెంజ్ సందర్భంగా ఆర్టీసీ ప్రయాణికుల ఉత్తమ సదుపాయాలు కల్పించినందుకు రాష్ట్రంలో ఉత్తమ రీజియన్‌గా ఆదిలాబాద్ రీజియన్ ఎంపికైంది ఇందులో భాగంగా బుధవారం హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ చేతుల మీదగా రూ.75 వేల నగదు పురస్కారాన్ని ఆర్‌ఎం జానీరెడ్డి అందుకున్నారు. రీజియన్‌లోని అన్ని డిపోల్లో ఉత్తమ సేవలందించిన 12 మంది కండక్టర్లు, డ్రైవర్లకు సైతం నగదు పురస్కారం అందజేశారు.

ప్రతి పంచాయతీలో ఇంకుడు గుంతను నిర్మించాలి

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

ప్రతి గ్రామపంచాయతీలో కనీసం ఐదు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని డీఆర్డీఓ కిషన్ అన్నారు. బుధవారం ముత్నూర్ పంచాయతీలో ఇంకుడు గుంతలకు ఆయన ముగ్గును వేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో కనీసం ఐదు ఇంకుడు గుంతలను నిర్మించేలా ప్రతిపాదనలు తయారు చేయాలని, ఈజీఎస్ సిబ్బందికి సూచించారు. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ కింద ఈ ఇంకుడు గుంతలను నిర్మించేలా పథకాన్ని అమలు చేసిందని అన్నారు. డ్రైనేజీలో ఎక్కువ మురికి నీళ్లు పారే స్థలంలో ఈ ఇంకుడు గుంతను నిర్మించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జాధవ్ సంతోష్, టీఏ చవాన్ ప్రకాష్, పీఎస్ సత్యనారాయణ, సర్పంచ్ భాగుబాయి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిపై ఫిర్యాదు చేసిన విద్యార్థి సంఘాలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఉట్నూర్ మండలం లక్కారం హైస్కూల్‌లో ఉపాధ్యాయుడి ప్రవర్తనపై విద్యార్థులు ఫిర్యాదు చేశారు. తమ పట్ల అసభ్యంగా ఉపాధ్యాయుడు ప్రవర్తిస్తున్నారని హెచ్‌ఎంకు రాతపూర్వక ఫిర్యాదు చేశారు. ఈ విషయం హెచ్‌ఎం అంతర్గత విచారణ చేపట్టారు. కీచక ఉపాధ్యాయుడిపై ఆదిలాబాద్ డీఈఓ ప్రణీతకు అన్ని విద్యార్థి సంఘాల నాయకులు సైతం బుధవారం ఫిర్యాదు చేశారు. ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళనలు చేపడుతామని స్పష్టం చేశారు. ఇందులో ఆయా సంఘాల నాయకులు దుర్గం కళావతి, శాంతన్‌రావు, కుంటాల నవీన్ కుమార్, గొప్లే సుజయ్, సిడం సాయి, అశోక్, సలాం వరుణ్, హరీశ్, శంకర్, సందీప్, కిషన్ పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి



నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

సీఎం కేసీఆర్ హయంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. పల్లెపల్లెకు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమె మండలంలోని కొత్తపేట్ గ్రామంలో పర్యటించారు. పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు దాసరి గొండ మల్లయ్య, ధర్మరాజు, కొప్పుల రాజేశ్వర్, తుదిగెని రాజలింగం, వెంకాగౌడ్, అమంద శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ట్రెజరీ డీడీని కలిసిన పెన్షనర్స్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లాకు నూతనంగా వచ్చిన డిప్యూటీ డైరెక్టర్ ట్రెజరీస్ (డీడీ) హరికను ఆదిలాబాద్ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోషియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బుధవారం హరికను కలిసి పుష్పగుచ్ఛం అందించి, అభినందనలు సన్మానించారు. కార్యక్రమంలో ఎస్.శశికాంత్, ఎన్.దయాకరరెడ్డి, ఎం.గంగాధర్, బాపురావు, జి.దేవిదాస్, ఎస్.రాజవర్ధన్, ఏ.సత్యనారాయణ, దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

విధిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి

నవతెలంగాణ-నిర్మల్

వాహనదారులు విధిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే చట్టపరమైన తగు చర్యలు తీసుకుంటామని ఎస్పీ ప్రవీణ్ కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంతల యువత, ఇతర ప్రాంతాల్లో ఉన్న యువతగాని, వ్యక్తులుకి డ్రైవింగ్ లైసెన్స్ పొందడంలో తగు సహాయ, సహకారాల అనుమానాల నివృత్తి చేయడంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఒక హెల్ప్ లైన్ నెంబర్ 8712659595 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా డ్రైవింగ్ లైసెన్స్ పొందడంలో తగు సహాయ, సహకారాలు అందించడంలో జిల్లా వాసులు ఎవరైనా హెల్ప్ లైన్ నెంబర్‌కు సంప్రదించి సద్వినియోగం చేసుకోవచ్చని అన్నారు. అందరూ విధిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి, ట్రాఫిక్ రూల్స్‌ను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరాలని కోరారు.

లైబ్రరీ నాలెడ్జ్ సెంటర్‌కు స్థలాన్ని కేటాయించాలి

నవతెలంగాణ-బోథ్

నియోజకవర్గ కేంద్రంలోని లైబ్రరీ నాలెడ్జ్ సెంటర్‌కు స్థలాన్ని కేటాయించాలని ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం బోథ్ మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట జిల్లా కలెక్టర్ రాహుల్ రాజుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మంది నిరుద్యోగులు ఇక్కడ చదువుకోవడానికి సరైన వసతులు లేక దూర ప్రాంతాలకు వెళ్లి ఆర్థికపరమైన ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. బోథ్ పట్టణంలో లైబ్రరీ కొరకు స్థలం కేటాయించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలో స్థలాన్ని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుమేర్ పాషా, మండల కార్యదర్శి మున్సిఫ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-సారంగాపూర్



మండలంలోని జామ్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గుద్దేటి లక్ష్మీ నారాయణ, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సమీర్, అలీమొద్దీన్ బాధిత కుటుంబాలను బుధవారం మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పరిమర్శించారు. మృతి గల కారణాలు అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మంత్రి వెంట బీఆర్‌ఎస్ మండల ఇన్‌చార్జీ మురళీధర్‌రెడ్డి రైతుబంధు జిల్లా అధ్యక్షులు వెంకట్ రాంరెడ్డి, ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, అడెల్లి పోచమ్మ చైర్మెన్ అయిటి చందు, ఎఎంసీ చైర్‌పర్సన్ ఆశ్రిత శ్రీనివాస్ రెడ్డి, మాజీ చైర్మెన్ రాజ్ మహమ్మద్, పవర్ రాజేష్, దినేష్, కండేల భోజన్న ఉన్నారు.

అర్హులైన గిరిజనులకు పోడు పట్టాలు

- గిరిజనులపై కేసులు ఎత్తివేత
- ప్రతి గిరిజన రైతు వ్యవసాయానికి త్రీఫేజ్ విద్యుత్ ఉచితం
- మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి



నవతెలంగాణ-కుభీర్

దేశంలోనే తెలంగాణ రాష్ట్ర సంక్షేమంలో ముందు వరుసలో ఉండగా, సంక్షోభంలో మాత్రం బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు మొదటి వరుసలో ఉన్నట్టు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. మండల కేంద్రంలోని నగేష్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డితో కలిసి మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి చేతులు మీదుగా బుధవారం 278 మంది గిరిజన ప్రజలకు పోడు భూముల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ అడవి తల్లి ఒడిలో పండుగ వాతావరణం పోడు పట్టాలను పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. పోడు భూముల పట్టాల పంపిణీ అనంతరం మీకు ఎలాంటి భయం లేదని అన్నారు. ఈ పట్టాలు అందుకోవడం వల్ల మీకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని, ధరణిలో మీ పేరు ఎక్కడం, మీకు పాస్ బుక్ రావడం. అదే విధంగా ఎకరానికి ఏడాదికి రూ.10 వేలు రైతుబంధు డబ్బులు మీ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. దీంతో పాటు ఉచిత విద్యుత్, రైతు ఏ కారణంతో నైనా రైతు చనిపోయినట్లైతే రైతు బీమా కింద రూ.5లక్షలు అందించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా అటవీ అధికారులతో ఎలాంటి వేధింపులు ఉండవని అన్నారు. మీపై పెట్టిన కేసులు తొలగించేలా సీఎం వద్దకు తీసుకెళ్తామని, వారసత్వ హక్కు భూమిపై వస్తుందన్నారు. పోడు పట్టాలు అందుకున్న వారికి ఇకనుంచి ఉచిత విద్యుత్‌తో పాటు 24 గంటల కరెంటు సరఫరా, ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు, ఇకనుంచి సబ్సిడీపై పొందుతారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అల్కతాయి సంజయ్, జిల్లా గ్రామీణ అధికారి విజయలక్ష్మి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎన్నిల అనిల్ పీఏసీఎస్ చైర్మెన్ గంగా చరణ్, వైస్ ఎంపీపీ మోహియొద్దీన్, మాజీ జడ్పీటీసీ శంకర్ చవాన్, బీఆర్‌ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూము రాజేశ్వర్, తహసీల్దార్ విశ్వంబర్, మండల నాయకులు గిరిజనులు బీఆర్‌ఎస్ కార్యకర్తలు, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.

కౌన్సిలర్ దూషించాడని కార్మికుల నిరసన



నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

కౌన్సిలర్ దూషించాడని ఖానాపూర్ మున్సిపల్ పారిశధ్య కార్మికులు బుధవారం కార్యాలయం ఎదుట బైటాయించి నిరసన తెలిపారు. పార్క్‌లో విధులు నిర్వహించే జావేద్‌ను వార్డు కౌన్సిలర్ తొంటి శ్రీనివాస్ మంగళవారం రాత్రి అకారణంగా దూషించాడని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి పారిశుధ్య పనులు చేసే తమపట్ల కౌన్సిలర్ ఇలా దూషించడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం జరిగే వరకు తామంతా విధులకు హాజరు కామని హెచ్చరించారు. పార్క్‌లో పనిచేసే కార్మికుడు జావెద్ విషయాన్ని కమిషనర్ మనోహర్, కలెక్టర్ ఆదృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కలెక్టర్ సూచన మేరకు కౌన్సిలర్‌పై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కౌన్సిలర్‌పై కేసు నమోదు చేయాలి : సీఐటీయూ

పారిశుధ్య కార్మికుల మనోభావాలను కించపరిచేలా దూషించిన కౌన్సిలర్‌పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్, ఏఐటీయూసీ జిల్లా నాయకుడు ఉపాలి డిమాండ్ చేశారు. కార్మికులకు మద్దతుగా నిలిచి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కార్మిక యూనియన్ నాయకులు జావెద్, గంగాధర్, నాగరాజు, నరేష్, శేఖర్, భూమన్న, ప్రేమల, గంగవ్వ పాల్గొన్నారు.

వ్యవసాయ పనిముట్లను అందజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



సన్న, చిన్నకారు రైతులను ప్రోత్సహించాలన్న ఉద్యేశంతో వారికి సబ్సిడీ కింద అందిస్తున్న వ్యవసాయ పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జోగు రామన్న సూచించారు. లోటస్ ఆగ్రో ఏజెన్సీ ద్వారా సీఎస్‌ఆర్‌ఎస్ కింద పేర్లు నమోదు చేసుకున్న రైతులకు తక్కువ ధరతో వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. కార్యక్రమ ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై రైతులకు ఆయా పరికరాలను అందజేశారు. అంతకుముందు ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా ఆయనను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తక్కువ ధరతో నాణ్యమైన వస్తువులు అందించాలన్న ఉద్యేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఇటువంటి అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్నదాతల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని వివరించారు. ఆయా పరికరాల మార్కెట్ ధరలు, రైతులకు అందిస్తున్న ధరల వివరాలను అడిగి తెలుసుకుని నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, కౌన్సిలర్ పందిరి భూమన్న, బీఆర్‌ఎస్ అధికార ప్రతినిధి గంగారెడ్డి, గంధ్రత్ సంతోష్‌లతో పాటు వ్యవసాయ అధికారులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

సర్వేలో ప్రకటించిన పేర్లందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలి



నవతెలంగాణ-ఉట్నూర్

ప్రభుత్వం నిర్వహించిన పోడు భూముల సర్వేలో గుర్తించబడి, పేర్లున్న అందరికి వెంటనే హక్కుపత్రాలు ఇవ్వాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాప్రంథా జిల్లా కార్యదర్శి నంది రామయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో బాధిత పోడు రైతులతో కలిసి ఐటీడీఏకు వచ్చి పీఓ చాహత్ బాజ్ పాయ్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ మండలం సేవ్య నాయక్ తండాకు చెందిన గిరిజనులు గత దశాబ్దాల నుంచి సారంగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లేడుకుంటలో పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. పోడు భూములు సాగు చేసుకున్న వారందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని గత సంవత్సరం నవంబర్ నెలలో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారని అన్నారు. సర్వేలో పోడు రైతుల పేర్లు నమోదు చేసుకున్నప్పటికీ ప్రభుత్వం ఇటీవల పట్టాల పంపిణీ చేసే క్రమంలో మరో జాబితాలో పేర్లు లేకపోవడంతో అసహానికి గురయ్యారని పేర్కొన్నారు. దశాబ్దాల కాలంగా పోడు భూములనే నమ్ముకుని వ్యవసాయం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఆ భూములకు పోడు హక్కులు కల్పించాల్సింది పోయి జాబితాలో పేర్లు లేకపోవడంపై అంతర్యమేమిటని, జిల్లేడుకుంటలో సాగు చేసుకుంటున్న పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజన రైతులందరికీ వెంటనే హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట పోడు రైతులు రవి, తిరుమల, ఉత్తమ్, రామచందర్, గణేష్, గంగారాం, ప్రమీల, లావణ్య, సునీత, శ్రీనివాస్, మమత ఉన్నారు.

మున్సిపల్ కమిషనర్ బీఆర్‌ఎస్ కండువా కప్పుకోవాలి

- బీజేవైఎం ఆధ్వర్యంలో ముట్టడి
- అడ్డుకొని అరెస్ట్ చేసిన పోలీసులు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్ ఎమ్మెల్యేకు తొత్తుగా మారారని, బీఆర్‌ఎస్ కండువా కప్పుకోవాలని బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి సూర్య కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే జోగు రామన్న జన్మదిన సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ సిబ్బందికి జన్మదిన వేడుకల్లో పాల్గొనాలని సోషల్ మీడియా ద్వారా సమాచారం అందించడాన్ని ఖండిస్తూ బీజేవైఎం నాయకులు మున్సిపల్ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. నాయకులు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఇరువురికి తోపులాట జరుగగా స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. అనంతరం నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. కిరణ్ మాట్లాడుతూ జోగు రామన్న మీద అదేవిధంగా బీఆర్‌ఎస్ పార్టీ మీద అంతా ప్రేమ ఉంటే పార్టీ కండువా కప్పుకొని పని చేయాలని ఎద్దేవా చేశారు. అధికార దుర్వినియోగం చేయడం తప్పని, బీజేవైఎం తరఫున మిమ్మల్ని హెచ్చరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇలాంటివి మరొకసారి జరిగితే పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు పట్టణ అధ్యక్షులు శివగౌడ్, రాకేష్, కలాల సాయి, క్రాంతి కుమార్, శివ, రాకేష్, గోపి, నిఖిల్ పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

నిబంధనలకు విరుద్ధంగా నోట్ బుక్స్, పుస్తకాలు, టై, బెల్ట్, యూనిఫాం అమ్ముతున్న ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి కేశవ్ డిమాండ్ చేశారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం డీఈఓ ప్రణీతకు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. చర్యలు తీసుకోని పక్షంలో సంఘం ఆధ్వర్యంలో ఆందోళ చేపడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు తబ్రేజ్ ఉన్నారు.

సొనాల మండలం ఏర్పాటుతో భారీ విజయోత్సవ ర్యాలీ



నవతెలంగాణ-బోథ్

మండలంలోని నూతనంగా సొనాల గ్రామాన్ని మండలంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో బుధవారం బీఆర్‌ఎస్ పార్టీ అలాగే గ్రామ చుట్టూ పక్కల 12 గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మండలం ఏర్పాటుకు సహకరించిన ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న, మాజీ మంత్రి గోడం నగేష్, నేరడిగొండ జెడ్పీటీసీ అనిల్ జాదవ్, బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్‌లను గజమాలతో క్రేన్ ద్వారా స్వాగతం పలికారు. అలాగే భారీ ర్యాలీలో ఆదివాసీ, బంజారా నృత్యాలతో అలరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ సొనాల గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని దాదాపు 70 రోజులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరాహార దీక్షలు చేసి, బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ కృషితో మండలాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం మాజీ మంత్రి గోడం నగేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సొనాల మండలాన్ని ప్రకటించే వరకు నా సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. అనంతరం ఎంపీపీ తుల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ 2018లో సొనాల మండలాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన సందర్భంలో సీఎం సొనాల గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చెట్లపల్లి సదానందం, నాయకులు జీవి రమణ, ఆడే గజేందర్, మిట్కరే రాజేశ్వర్, దామెర్ల రామ్‌రెడ్డి, పోతన్న, గుడాల శేఖర్, బత్తుల రమేష్, కదం ప్రశాంత్, బండారు శ్రీధర్‌రెడ్డి, కల్లూరు దేవేందర్, మణిందర్‌సింగ్, రాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోని స్వీపర్లకు కనీస వేతనం రూ.27వేలు ఇవ్వాలి

- స్వీపర్ల సమ్మెకు సీపీఐ(ఎం) మద్దతు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లకు కనీస వేతనం రూ. 27వేలు ఇవ్వాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ పదిహేను లక్షలు ఇవ్వాలని, అక్రమ తొలగింపులు ఆపాలని, చనిపోయిన వారి కుటుంబంలో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట స్కూల్ స్వీపర్లు చేపడుతున్న సమ్మె కొనసాగుతుంది. ఈ సమ్మెకు బుధవారం సీపీఐ(ఎం) పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30, 40 సంవత్సరాలుగా పనిచేస్తున్న వారికీ కేవలం నాలుగు వేలు మాత్రమే చెల్లిస్తూ వెట్టిచాకిరి చేయించు కోవడం అన్యాయమని అన్నారు. వెంటనే వారీ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుందన్నారు. వారికి మద్దతు తెలిపిన వారిలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బండి దత్తాత్రి ఉన్నారు.

కిర్గుల్(బి)లో బయట పడ్డ వీరగల్లు శాసనం

నవతెలంగాణ-బాసర

మండల పరిధిలోని కిర్గుల్ (బి) గ్రామంలోని కుంటగట్టు మీద కొన్ని శిల్పాలు బయటపడ్డాయి. స్థానికులు గుర్తించి కొత్త తెలంగాణ చరిత్ర బృందం పరిశోధక సభ్యులకు సమాచారం ఇచ్చారు. బలగం రామ్మోహన్, మంత్రి శ్రీనివాస్ వాటిన పరిశీలించారు. శిల్పాలలో వందేండ్లలోపు గణపతి, హనుమంతుల ఉబ్బణ శిల్పాలున్నాయని వీరగల్లు పోరాడుతున్న వీరుల ఆహార్యాన్నిబట్టి ఈ వీరగల్లు రాష్ట్రకూటుల 9వ శతాబ్దానికి చెందినదిగా గుర్తించారు. వీరగల్లు మీదున్న శాసనం బాగా చెదిరిపోయింది. 5 పంక్తుల తెలుగు కన్నడ లిపి, కన్నడ భాషా శాసనంలో 'కర్యమ' అనే వీరుని పేరు ప్రస్తావించబడ్డది. మృతుడైన వీరుని ధర్మానికై వేయబడిన ఈ వీరగల్లు ఆచంద్రార్కం వుండాలని ఈ వీరగల్లు మీద సూర్య, చంద్రులు, కత్తి, ఆవులను చెక్కారు.

నేటి నుంచి గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల నిరవధిక సమ్మె

నవతెలంగాణ-నిర్మల్

గ్రామపంచాయతీ ఉద్యోగుల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె నేటి నుంచి నిర్వహిస్తున్నట్టు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ అన్నారు. బుధవారం గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె నోటీసును డీపీఓ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.19వేల 500 చెల్లించాలన్నారు. కారోబారి, బిల్‌కలెక్టర్‌లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని అన్నారు. అర్హులందరికీ పదోన్నతులు కల్పించాలన్నారు. ఇన్సూరెన్స్ రూ.2 లక్షల నుంచి రూ.5లక్షల వరకు పెంచాలని, ఈఎస్‌ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని అన్నారు. అంతకు ముందు తమ కార్యాలయంలో వాల్ పోస్టర్లు విడుదల చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నర్సయ్య, జిల్లా కార్యదర్శి సతీష్, మధు, లచ్చన్న, చిన్నయ్య, శ్రీనివాస్, దేవరావు పాల్గొన్నారు.

ముగిసిన వృత్తి నైపుణ్య శిక్షణ

నవతెలంగాణ-నిర్మల్

జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఫంక్షన్ హాల్‌లో గత పది రోజులుగా కొనసాగుతున్న కరెంట్ సారెపై కుమ్మరి వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా కుమ్మరి జాగృతి, సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భూసారపు గంగాధర్ మాట్లాడారు. జిల్లాలో నిర్మల్, భైంసా పట్టణంలో రెండు శిక్షణా కేంద్రాలలో 30 మంది చొప్పున మొత్తం 60 మంది కుమ్మరి వృత్తి కళాకారులకు శిక్షణను ఇచ్చామని తెలిపారు. ఆధునిక యంత్రాలలో అదునాతన మట్టి పరికరాలను తయారు చేసి ప్రజల ఆకాంక్షల మేరకు వివిధ ఆకర్షణీయ రూపాలలో వాటిని తయారు చేయబోతున్నామని అన్నారు. కార్యక్రమంలో జాగృతి సంక్షేమ సంఘం నిర్మల్ నియోజకవర్గ అధ్యక్షులు కొత్తపల్లి రఘు, ప్రధాన కార్యదర్శి రాజారపు శ్రీనివాస్, వృత్తి విభాగం అధ్యక్షులు పోతుగంటి సంతోష్, కార్యదర్శి కొత్తపల్లి నగేష్, పట్టణ ఆర్థిక కార్యదర్శి కొత్తపల్లి రాజేశ్వర్, సాయిబాబా, ఐసీఐసీఐ బ్యాంక్ మేనేజర్ కోటగిరి శ్రీకాంత్, సలిగంటి రమేష్, మాస్టర్ ట్రైనర్ సిలారీ సాయన్న, శిక్షణార్థులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్

క్రీడా పాఠశాలలకు 10న ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో 4, 5వ తరగతుల్లో ప్రవేశానికి ఈ నెల 10న కాగజ్‌నగర్ జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్టు మండల విద్యాధికారి గడ్డం భిక్షపతి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాగజ్‌నగర్ మండల స్థాయి విద్యార్థుల ఎంపిక పోటీలు జవహర్ నవోదయ విద్యాలయంలో ఉదయం 10 గంటల నుండి నిర్వహించబడతాయని పేర్కొన్నారు. 4వ తరగతిలో ప్రవేశానికి 1 సెప్టెంబరు 2013 నుంచి 31 ఆగస్టు 2014 మధ్య జన్మించి ఉండాలని, 5వ తరగతిలో ప్రవేశానికి 1 సెప్టెంబరు 2012 నుంచి 31 ఆగస్టు 2013 మధ్య జన్మించి ఉండాలన్నారు. మండలంలోని అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు అర్హులైన విద్యార్థులను పరీక్షలకు హాజరయ్యేలా చూడాలని ఎంఈఓ సూచించారు.

సైడ్ డ్రైన్ నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-వేమనపల్లి



మండలంలోని కేతనపల్లి గ్రామంలో పినుమల్ల పెంటయ్య ఇంటి నుండి బంజెరు దొడ్డి వరకు జిల్లా పరిషత్ నిధులు రూ.5 లక్షలతో సైడ్ డ్రైన్ పనులను సర్పంచ్ అవులమారి దుర్గక్కతో కలిసి జడ్పీటీసీ స్వర్ణలత సంతోష్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నీల్వాయి ఎంపీటీసీ ఆర్ సంతోష్ కుమార్, నీల్వాయి సర్పంచ్ గాలీ మధు, మాజీ వైస్ ఎంపీపీ ఒడిల రాజన్న, మాజి జడ్పీటీసీ తుమ్మిడి లచయ్య, కేతనపల్లి ఉప సర్పంచ్ చటారి రామన్న, వార్డు సభ్యులు దొబ్బల రవి, నాయకులు బొద్దున రాంచందర్, దోమల సత్యనారాయణ, హనుమాడ్ల పోషన్న, టకిరే ఒళ్లేష్, దిబ్బల పోశం, కోడూరి దుర్గయ్య పాల్గొన్నారు.

గిరిజన క్రీడాఅధికారి మీనారెడ్డికి ఆత్మీయ సన్మానం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

గిరిజన క్రీడల అధికారిగా నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన బండ మీనారెడ్డిని జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల క్రీడ పాఠశాలలో ఆ శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల్లో క్రీడల అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. జిల్లా అధికారిగా బాత్యలు చేపట్టడం మరింత బాధ్యత పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ప్రధానోపాధ్యాయులు, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు సీహెచ్. ప్రసాద్, ప్రధాన కార్యదర్శులు ఉద్ధవ్, రాష్ట్ర నాయకులు అశోక్ కుమార్, రాష్ట్ర పీజీహెచ్ఎం అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందన్, ప్రతినిధులు ప్రకాష్, స్వర్ణలత, మీర్ సింగ్, కృష్ణారావు, శ్రీనివాస్, జయంతి షేకు, చుక్కరావు, గోపాల్‌రెడ్డి, కైలాసపతి, ప్రేమ్‌దాస్ పాల్గొన్నారు.

పాల్వాయి హరీష్‌బాబు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సిర్పూరు నియోజకవర్గ నాయకులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు జన్మదినం పురస్కరించుకొని బుధవారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు వేడుకలు నిర్వహించారు. స్థానిక హరీష్‌బాబు నివాసంలో హరీష్‌బాబు తల్లి, మాజీ ఎమ్మెల్యే రాజ్యలక్ష్మి కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన ఇంటి ఆవరణలో మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు సింధం శ్రీనివాస్, ఈర్ల విశ్వేశ్వర్‌రావు, డెబ్బటి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు కొంగ సత్యనారాయణ, నాయకులు వీరభద్రచారి, మాచర్ల శ్రీనివాస్, ముత్తు అశోక్, అరుణ్ లోయ, సౌరభ్ దాత్రక్, కొండ తిరుపతి, ఎస్ సంతోష్, డొంగ్రి కార్తీక్, చేరాల శ్రీనివాస, సిహెచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

హైటెక్ సిటీలో సీసీ రోడ్లు మంజూరు చేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని జనకాపూర్ ఐసీడీఎస్ కార్యాలయం పక్కన గల హైటెక్ సిటీలో సిసి రహదారులు మంజూరు చేయాలని కాలనీవాసులు బుధవారం ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి 40 కుటుంబాలు హైటెక్ సిటీలో ఇండ్లు నిర్మించుకొని ఉంటున్నారని తెలిపారు. వర్షాకాలం రోడ్లు లేకపోవడంతో బురదతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన రహదారి నుండి కాలనీకి వచ్చే రహదారితోపాటు అంతర్గత రహదారుల్లో సిసి వేయాలన్నారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సతీష్, నాయకులు చిలువేరు వెంకన్న, బాలేశ్‌గౌడ్, పాల్గొన్నారు.

ఓసీ ఆర్వీఆర్ కాంట్రాక్టు కార్మికుల ఆందోళన

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని దుబ్బగూడెం శివారులోని కళ్యాణిఖని ఓపెన్ కాస్ట్‌లో ఆర్వీఆర్ కాంట్రాక్టు యాజమాన్యానికి సంబంధించిన కాంట్రాక్టు కార్మికులు ఆందోళనకు దిగారు. తమకు పెరిగిన వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఓపెన్ కాస్ట్ దారిలో ఆందోళ చేపట్టారు. తమకు పెరిగిన వేతనాలు అందించే వరకు విధులకు హాజరు కామని పేర్కొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

విద్యార్థులకు విద్యతో పాటు రుచికరమైన భోజనాన్ని అందించాలని ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని జ్యోతిభాపులే బాలికల పాఠశాల, మోతుగుడలోని ప్రభుత్వ పాఠశాలలను బోజనశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించి, వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు. ప్రభుత్వ నిబంధన మేరకు పాఠశాలలో మెనూ ఉండాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలి బిన్ అహ్మద్, ఎంఈఓ మనుకుమార్ పాల్గొన్నారు.

రాయితీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రాయితీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మల్లికార్జున్ అన్నారు. మండలంలోని వావుదాం, మోతుగుడా గ్రామాలలో బుధవారం వ్యవసాయ అధికారులతో కలిసి రైతులకు రాయితీపై వచ్చిన కంది విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులను అభివృద్ధి పరచడానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్, సింగిల్‌విండో చైర్మన్ అలి బీన్ అహ్మద్, సర్పంచ్ సువర్ణ, నాయకులు వినోద్ పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బందితో ప్రయివేటు పనులు

నవతెలంగాణ-నస్పూర్

నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో ఓ వాణిజ్య నిర్మాణ పనులకు స్థానిక కౌన్సిలర్ మున్సిపల్ సిబ్బందితో పని చేయించడం చర్చనీయాంశంగా మారింది. పురపాలికలోని 17వ వార్డు కటిక దుకాణాల వద్ద స్థానిక కౌన్సిలర్ మేకల దాసు తన సొంత పనుల నిమిత్తం వాణిజ్య సంబంధమైన గదిని అద్దెకు తీసుకొని మరమ్మత్తుల నిమిత్తం మున్సిపల్ సిబ్బందితో పనులు చేయిస్తున్న విషయం తెలిసి నవతెలంగాణ బుధవారం క్లిక్ మనిపించింది. పనులు చేస్తున్న ఉద్యోగులు నవతెలంగాణతో మాట్లాడుతూ 17వ వార్డు కౌన్సిలర్ మేకల దాసు పనులు చేయమన్నారని చెప్పడం గమనార్హం. బాధ్యతగల కౌన్సిలర్ ఇలా మున్సిపల్ సిబ్బందిని తన సొంత పనులకు వాడుకోవడాన్ని పలువురు విమర్శిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు సిబ్బందిపై, కౌన్సిలర్‌పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని రోటిగూడ, హాస్టల్ తండా, మొర్రిగూడ గ్రామ పంచాయతీల నూతన భవనాల నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనగ్రామ పంచాయతీలను అన్ని అంగులతో నిర్మంచడం జరుగుతుందని అన్నారు.

ఆదివాసులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

నవతెలంగాణ-జన్నారం



ఆదివాసీ గిరిజనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖా నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని హాస్టల్ తండా, రూప్‌నాయక్ తండా, కిష్టాపూర్, హాస్టల్‌తండా, కలమడుగు, లో త్రౌ, మురిమడుగు, వెంకటాపూర్ పోన్కాల్, గ్రామాలకు చెందిన 300మంది ఆదివాసీ గిరిజనులకు, 486 ఎకరాలపోడు భూములకు పట్టాలని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివాసి గిరిజనులకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వారి పాలన వారే నిర్వహించుకునే విధంగా, అభివృద్ధి చేసుకునే విధంగా తండాలను గూడాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేశామన్నారు. అన్ని గ్రామాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశామన్నారు. గిరిజన గూడాలలో గిరి వికాస్ పథకం కింద త్రీఫేస్ విద్యుత్ లైన్లను అందించి, బోర్లు వేసి సాగు, త్రాగునీరుకు కొదవ లేకుండా చేశామన్నారు. తండాలలో సేవాలాల్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. అలాగే ఆదిలాబాద్ జిల్లాలో కేస్లాపూర్ గ్రామంలో ఉన్న నాగోబా ఆలయాన్ని ఆదివాసీ గిరిజనుల ఆరాధ్య దైవాన్ని మరింత అభివృద్ధి చేశామన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ కల్పించిన ప్రభుత్వం తెలంగాణని అన్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల మతాలను కులాలను సమాన దృష్టితో చూస్తోందన్నారు, ప్రజలు రాష్ట్ర ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం సహాయనిధి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఆర్డీఓ ఏ.వేణు, తహసీల్దార్ ఇట్యాల కిషన్, ఇన్‌ఛార్జి ఎంపీడీఓ రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీపతి పద్మ బుచ్చన్న, ఎంపీపీ మాదాడి సరోజన రవీందర్‌రావు, వైస్ ఎంపీపీ సుతారి వినయ్ కుమార్, పార్టీ అధ్యక్షులు గుర్రం రాజారాంరెడ్డి, కోఆప్షన్ సభ్యులు మున్వర్ అలీ ఖాన్, పీఏసీఎస్ చైర్మన్‌లు నాసాని రాజన్న, శీలం రమేష్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మమ్మద్ రియాజుద్దీన్, సర్పంచ్ల ఫోరం జన్నారం మండల అధ్యక్షుడు జాడి గంగాధర్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్, జిల్లా అధికార ప్రతినిధి సిటీ మల భరత్ కుమార్, స్థానిక సర్పంచ్ జక్కు భూమేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుమ్మిడే భీమేష్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుమ్మిడే భీమేష్ డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి అశోక్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. బెజ్జూర్ మండల్ పాపన్నపేటలో 190 మంది విద్యార్థులకు ఒకరే టీచరు ఉన్నారని పాఠశాలలో వెంటనే ఉపాధ్యాయులని నియమించాలని కోరారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో మన ఊరు మనబడి పనులు చేపట్టాలని అన్నారు. పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నెలకొన్న అవినీతిపై దృష్టి సారించాలన్నారు. కాగజ్ నగర్ డివిజన్ కేంద్రంలో దాదాపుగా రెండు వేల మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని, వారందరి సౌకర్యార్థం మేనేజ్మెంట్ హాస్టల్ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో రెన్యూవల్ ఉత్తర్వులు లేకుండా కొనసాగుతున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పుస్తకాలు, యూనిఫామ్స్, టై బెల్ట్, షూస్ అమ్ముతూ విద్యని ఒక వ్యాపారంలా చేస్తున్నారని, అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులని ఇబ్బందులకు గురి చేస్తున్న, ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు వసాకే సాయికుమార్, ఎస్కే జాఫర్, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.నితీష్ పాల్గొన్నారు.

అన్ని సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలి

నవతెలంగాణ-నస్పూర్



గనులపై జరిగే అధికార కార్యక్రమంలో అన్ని సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలని జాతీయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఆర్కే న్యూటెక్ గనిలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ సంఘాల నాయకులు మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు సంఘంగా కొనసాగుతున్న టీబీజీకేఎస్ కాల పరిమితి ముగిసినప్పటికీ అధికార కార్యక్రమాలలో వారికే ప్రాధాన్యత ఇవ్వడం సరికాదని విమర్శించారు. ఇటీవల డైరెక్టర్ పా బలరాం నాయక్ అన్ని సంఘాలకు సమాన ప్రాధాన్యత ఇస్తామని మాట ఇచ్చినప్పటికీ యాజమాన్యం పాటించడం లేదని తెలిపారు. ఇప్పటికైనా అన్ని గనులపైన, డివిజన్ కమిటీలలో సమాన ప్రాధాన్యత ఇవ్వకుంటే భవిష్యత్తులో జేఏసీ చేసే ఆందోళనకు యాజమాన్యమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అనంతరం ఇన్‌ఛార్జి మేనేజర్ రమేష్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ నాయకులు నాతాడి శ్రీధర్‌రెడ్డి, తలారి వినయ్ కుమార్, రాగం రాజేందర్, కమలాకర్, స్వామి, సీఐటీయూ నాయకులు కస్తూరి చంద్రశేఖర్, అజయ్, ఏఐటీయూసీ నాయకులు గజ్జి రమేష్, సందీప్ కుమార్, శ్రీకాంత్, ఐఎన్టీయూసీ నాయకులు మహేందర్, హెచ్ఎంఎస్ నాయకులు కిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆదివాసీ మహిళపై లైగిన దాడి, హత్య చేసిన దుండగులను ఉరితీయాలి

నవతెలంగాణ-కెరమెరి

ఆదివాసీ మహిళ పై లైగిక దాడి, హత్య చేసిన దుండగులకు ఉరి శిక్ష వేయాలని తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు కోవ విజయ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గత నెల 20వ తేదిన ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం దనోర గ్రామంలోని ఆదివాసీ మహిళకు న్యాయం చేయాలని అన్నారు. పోలీసులు సిసి పుటేజ్ ఆధారంగా ముగ్గురు దుండుగులు సామూహికంగా లైగిక దాడి, హత్య చేసి బావిలో తోసేసి వెళ్లినట్లు నిర్ధారించారని తెలిపారు. దుండలపైన ఇప్పటివరకు చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ఆదివాసీ మహిళ అయినందుకే చర్యలు తీసుకోవడంలో వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. ఆదివాసీ మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్న ప్రభుత్వం స్పందించకపోవడాన్ని తప్పుబట్టారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఇలాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయని విమర్శించారు. సత్వరమే ప్రభుత్వం స్పందించి నిందితులకు ఉరి శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెందోర్ రాజేశ్వర్, ఆదివాసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు సేడ్మకి తుకారాం, సీడం నగేష్ పాల్గొన్నారు.

నేడు ఎంపిక జాబితాలపై సాయంత్రంలోగా అభ్యంతరాలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా సమగ్ర శిక్షలో నియామక ప్రక్రియలో భాగంగా ఎంఐఎస్, డాటా ఎంట్రీ ఆపరేటర్స్, అసిస్టెంట్ ప్రోగ్రామర్, ఐఈఆర్పీల తాత్కాలిక ఎంపిక జాబితాను జిల్లా విద్యాశాఖ వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంచామని నేటి సాయంత్రంలోగా అభ్యంతరాలను తెలపాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపిక జాబితా డీఈఓకేబీఏఎస్ఎఫ్.డబ్ల్యూఈఈబీఎల్‌వై.సీఓఎం వెబ్ సైట్‌లో అందుబాటులో ఉందని పేర్కొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె పోస్టర్ విడుదల

నవతెలంగాణ-ఆసిఫాబాద్

డిమాండ్ల పరిష్కారానికి గురువారం నుంచి పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను సీఐటీయూ కార్యాలయంలో జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ. 26,000, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, బిల్ కలెక్టర్, కారోబార్లకు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల పాలిట శాపంగా మారిన మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, జీఓ ఎంఎస్ నెంబర్ 51ను సవరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా పంచాయతీ కార్మికుల వ్యక్తిగత అకౌంట్‌లో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామపంచాయతీ కార్మికునికి రూ. 10 లక్ష ఇన్సూరెన్స్ కల్పించాలని ఈ డిమాండ్ల పరిష్కారానికి గురువారం నుండి గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మెను జిల్లాలో కూడా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రాజేందర్, జేఏసీ చైర్మన్ పెరిక శ్రీకాంత్, ఏఐటీయూసీ అధ్యక్షుడు దివాకర్, మహేష్, బీఆర్ఎస్ కేవీ నాయకులు సుధాకర్, రాజు, సమ్మయ్య, దుర్గ ప్రసాద్ పాల్గొన్నారు.

శ్మశానవాటిక స్థల ఆక్రమణపై ఫిర్యాదు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ మండలం చింతగూడ ఏరియాలోని శ్మశానవాటిక స్థలం ఆక్రమణకు గురవుతుందంటూ మాజీ కౌన్సిలర్ బాల్క శ్యాంకుమార్(మోనీ) రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. బుధవారం ఆయన ఆక్రమణకు గురవుతున్న స్థలాన్ని పరిశీలించారు. ఆ సమయంలో స్థలాన్ని ట్రాక్టర్‌తో చదును చేస్తుండడంతో తహసీల్దార్ మునావర్ షరీఫ్‌కు ఫిర్యాదు చేశారు. ఆర్ఐ సంఘటనాస్థలానికి వచ్చి విచారణ జరిపి ట్రాక్టర్‌ను తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ శ్యాంకుమార్ మాట్లాడుతూ సర్‌సిల్క్ గతంలో శ్మశానవాటికలకు ఈ స్థలాన్ని కేటాయించిందని, దీనిని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. అధికారులు కబ్జాకు గురి కాకుండా కాపాడాలని కోరారు.

రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

రైతుల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, ఆ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. కాగజ్‌నగర్ వ్యవసాయ సహకార సంఘంలో జాతీయ ఆహార భద్రత మిషన్ పథకంలో భాగంగా వంద శాతం సబ్సిడీ విత్తనాలను బుధవారం ఆయన పంపిణీ చేశారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం నుంచి వస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని మంచి దిగుబడులు పొందాలన్నారు. రైతులు సాగు చేస్తున్న పంటలను ఏఈఓల వద్ద ఖచ్చితంగా నమోదుచేసుకోవాలని సూచించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కాసం శ్రీనివాస్ మాట్లాడుతూ విత్తనాలను తీసుకున్న ప్రతి రైతు సాగు చేసి మంచి దిగుబడి పొందాలన్నారు. రైతులు పంట మార్పిడి చేయాలని, ప్రభుత్వం నుంచి వచ్చిన జాతీయ ఆహార భద్రత పథకం ద్వారా ఎలాంటి ప్రయోజనాలు ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు విత్తనాలను రైతు వేదికల వద్ద తీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీపురుశెట్టి శంకరయ్య, సొసైటీ చైర్మన్ ఉమామహేశ్వర్, ఏఓ రామకృష్ణ, ఏఈఓలు యువరాణి, సృజన, రోహిణి, శైలేష్, ఏఎంసీ కార్యదర్శి భాస్కర్, ఆర్ఎస్ఎస్ మండల కోఆర్డినేటర్ సత్తన్న, రైతులు పాల్గొన్నారు.

ఎస్‌కేబీఎస్ 7వ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి కార్మిక బిడ్డల సంఘం(ఎస్‌కేబీఎస్) 7వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శ్రీరాంపూర్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియాలోని సింగరేణి కార్మిక విగ్రహానికి పూలమాల వేసి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోళ్ల నరేష్ మాట్లాడుతూ ఉద్యమాల పురిటి గడ్డ త్యాగధనుల కన్నా తల్లి సింగరేణి ప్రాంతంలో 7వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్న ఎస్‌కేబీఎస్ నాయకులందరికి శుభాకాంక్షలు తెలిపారు. కార్మిక వర్గం కోసం తమ సంఘం ఎనలేని పోరాటం చేసిందని అన్నారు. కార్మిక సమస్యల పట్ల వార సత్వ ఉద్యోగ కల్పనలో ఎనలేని పోరాటం చేశామని, సింగరేణి కార్మిక బిడ్డల సంఘం కార్మిక వర్గం కోసం అనేక పోరాటాలు చెయ్యడం జరిగిందని, కారుణ్య నియామకాల కోసం ప్రాణ త్యాగానికి సైతం వెనుకడనని సంఘం అని కార్మిక హక్కులతో పాటు బహుజన ప్రజల హక్కుల కోసం, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి మంచిర్యాల జిల్లా అభివృద్ధికి నిరంతరం పోరాడుతామన్నారు. బొగ్గు బ్లాకుల ప్రయివేటీ కరణకు వ్యతిరేకంగా 3 రోజుల సమ్మె విజయవంతం చెయ్యడంలోను తమ సంఘం విశేష కృషి చేశామన్నారు. ముఖ్యంగా సింగరేణి కార్మికుల ఆదాయపు పన్ను రద్దు చెయ్యాలని, సింగరేణి ఏరియాలో పరిశ్రమలు స్థాపించాలని డిమాండ్ చెశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దూట లింగస్వామి, నాయకులు సత్యం, శ్రీనివాస్, దొంతమల్ల శివకుమార్, అరుణ్, సుధమల్ల దామోదర్, సాగె శ్రావణ్, మాస్ శ్రావణ్, అరుణ్, సాగె శ్రవణ్ పాల్గొన్నారు.

ప్రమాదం జరిగితే తప్ప స్పందిచరా..?

నవతెలంగాణ-మందమర్రి

వాహనాలు ప్రమాదానికి గురైతే తప్ప సంబంధిత అధికారు స్పంచరని విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ అన్నారు. మందమర్రి మండలంలోని లిటిల్ ఫ్లవర్స్‌హై స్కూలు వాహనం దుబ్బపల్లి వద్ద రోడ్డుకి ఒక పక్కకి దిగబడటంతో విషయం తెలుసుకున్న ఆయన అక్కడికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లిటిల్ ఫ్లవర్స్ పాఠశాల వాహనాలపై చర్యలు తీసుకొని సీజ్ చేయాలన్నారు. రవాణా శాఖ నిబంధనలు తుంగలో తొక్కుతూ మితిమీరిన వేగంతో రోడ్డుపై స్కూల్ బస్‌లు నడుపుతున్నారని ఆరోపించారు. సాటి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించడమే కాకుండా సామర్థ్యానికి మించి విద్యార్థులను తీసుకెళ్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అనుమతులు లేని వాహనాలను ఉపయోగిస్తూ పిల్లల భద్రతను పట్టించుకోవడంలేదని, తక్షణమే పాఠశాల యాజమాన్యంపై అదే విధంగా మితిమీరిన వేగంతో వెళుతున్న పాఠశాల వాహనాలపై చర్యలు తీసుకొని సీజ్ చేయాలని లేని పక్షంలో విద్యార్థి జన సమితి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

మన ఊరు-మన బడి పనుల్లో వేగం పెంచాలి

నవతెలంగాణ-దండేపల్లి

ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న పనులలో వేగం పెంచి త్వరగా పూర్తిచేయాలని మండల విద్యాధికారి కాసుల రవీందర్ సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. బుధవారం గూడెం రంగంపల్లి, నంబాల, వెల్గనూరు ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న మన ఊరు-మన బడి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన గడువు పూర్తయిన పనులు ఇంకా పూర్తి కాలేదని ఇంకా నిర్మాణ దశలోనే ఉన్నాయని సదరు కాంట్రాక్టర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన గడువు దాటిపోయినందున పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థుల ప్రగతిని, మధ్యాహ్న భోజనం పథకం తీరును ఆయన పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనతో పాటు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. ఆయన వెంట సిఆర్పి ఉగ్గే రమేష్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

డైరెక్టర్లు వీసీలో పాల్గొన్న జీఎం

నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎస్‌వీకే శ్రీనివాస్, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ జి.వెంకటేశ్వర్‌రెడ్డి బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో శ్రీరాంపూర్ ఏరియా జీఎం బి.సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ల ఆధునీకరణ, పని తీరు, వేగవంతమైన బొగ్గు రవాణా, నాణ్యతా ప్రమాణాలు, తదితర విషయాలపై చర్చించారు. అలాగే హెచ్ఈఎంఎం యంత్రాలు పనితీరు, మరమ్మత్తులు, స్పేర్ పార్ట్స్ మొదలైన విషయాలు చర్చించి లక్ష్యాలకు అనుగుణంగా ఉత్పత్తికి ఎలాంటి విఘాతం కలుగకుండా చూడాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉపరితల గనుల్లో ఉపయోగించే భారీ యంత్రాల పనితీరు, వాటి వినియోగం ఎలా ఉందో డైరెక్టర్లు అడిగి తెలుసుకున్నారు. భారీ యంత్రాల మరమ్మతులకు సంబంధించిన అంశములపై చర్చించారు. శ్రీరాంపుర్ ఏరియాలో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి కేటాయించిన లక్ష్యాల ప్రకారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్లు ఎం.శ్రీనివాస్, వి పురుషోత్తమరెడ్డి, ఇన్‌ఛార్జి ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడ్డి, డీజీఎం కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ డీవీ రావు, శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాజెక్టు ఇంజనీర్ చంద్రశేఖర్, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఇంజనీర్ రమేష్ పాల్గొన్నారు.

పెండింగ్ డైట్ చార్జీల కోసం హాస్టల్ నిర్వహణ బంద్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

గత సంవత్సరం పెండింగ్‌లో ఉన్న డైట్ చార్జీలు చెల్లించనందుకు నిరసనగా నేటి నుండి హాస్టల్ నిర్వహణ చూడలేమని ఆశ్రమ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హెచ్‌డబ్ల్యూఓల జాయింట్ ఆక్షన్ కమిటీ తీర్మానించింది. జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో సంఘం నాయకులు మాట్లాడుతూ 2022-23 విద్యా సంవత్సరానికి పెండింగ్‌లో ఉన్న డైట్ ఛార్జీల కోసం గత నెలలో జిల్లా అధికారులకు తెలియజేశామని అన్నారు. నెలరోజులు గడుస్తున్నప్పటికీ కనీసం దానిపై స్పందించడం లేదని దీన్ని నిరసిస్తూ నేటి నుండి హాస్టల్ నిర్వహణ చేయలేమని ఉన్న సామాన్లకు సంబంధించి వివరాలను, స్టోర్ రూమ్ తాళాలను జిల్లా కార్యాలయంలో అందజేయడం జరిగిందన్నారు. వెంటనే గత సంవత్సరం పెండింగ్ బిల్లులు విడుదల చేయడంతో పాటు, అత్యవసర హాస్టల్ మరమ్మతులు చేపట్టాలన్నారు. సబ్జెక్టు సీఆర్టీల నియామక ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అన్ని పాఠశాలలకు స్కూల్ గ్రాంట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ గోపాల్, సభ్యులు అశోక్ కుమార్, స్వర్ణలత, ఏం.గోపాల్ పాల్గొన్నారు.

ఘనంగా పాల్వాయి హరీష్‌బాబు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చింతలమానేపల్లి



శివాజీ చౌరస్తాలో సిర్పూర్ నియోజకవర్గం బీజేపీ నాయకులు పాల్వాయి హరీష్‌బాబు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయి పంచారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు పురుషోత్తమచారి, ఎల్ములే మల్లయ్య, కుకడకర్ రమేష్, శ్రీమన్నారాయణ, నాగపూరే మోహన్, దనూరి సాయి, దుబ్బుల మురళీ, పవన్ పురోహిత, చప్లే సత్తన్న, లచ్చన్న రాందాస్, పోశన్న, చౌదరి సంజీవ్, నికాడి హరికృష్ణ, తిరుపతి, వెంకటేష్, మల్లేష్ పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల

కుమురం భీం-ఆసిఫాబాద్

గురువారం 06 జులై 2023

ఇంటింటికీ మొక్కలు పంపిణీ

నవతెలంగాణ-లక్ష్మణచాంద



మండలంలోని పొట్టపెల్లి(కె) గ్రామంలో సర్పంచ్ ఉల్లెజీ హైమావతి రాజు ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలని సర్పంచ్ సూచించారు. చెట్ల పెంపకంతోనే వాతావరణ సమతుల్యత, ప్రకృతి సంరక్షణ సాధ్యమన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోడు పట్టాలు పంపిణీ చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అటవీ హక్కు చట్టం-2005 కింద అర్హులైన ప్రతి ఒక్కరికి పోడు భూములకు పట్టాలను పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీఓ గార్డెన్, బోథ్ మండల కేంద్రంలోని రైతువేదికలలో నిర్వహించిన అటవీ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యేతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ హక్కు చట్టం ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు పోడు భూములకు పట్టాలను పంపిణీ చేస్తున్నామన్నారు. జల్, జంగల్, జమీన్ కోసం పోరాటం చేసిన కుమురం భీం ఆశయ సాధనకు రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు అటవీ హక్కు పత్రాల పంపిణీకి చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శులు, మండల రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించడంతో డిజిటల్ పాస్ పుస్తకాలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో 12,222 కుటుంబాలకు 31,683 ఎకరాలను అర్హులైన గిరిజనులకు అటవీ హక్కు పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టాలు పొందిన లబ్ధిదారులు పంచాయతీ, వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి, బ్యాంకు ఖాతాల వివరాలను అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పట్టా పాస్ బుక్ పొందిన లబ్ధిదారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల నాటి గిరిజనుల కలను అటవీ హక్కు పత్రాల పంపిణీతో రాష్ట్ర ప్రభుత్వం సాకారం చేసిందని అన్నారు. గిరిజనుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నామని అన్నారు. ఆదిలాబాద్ నియోజకవర్గంలో 2207 కుటుంబాలకు 4017 ఎకరాలకు అటవీ హక్కు పత్రాలను అందించడం జరుగుతుందని, పట్టాలు పొందిన ప్రతి ఎకరానికి రైతుబంధు అందిస్తామని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. గిరివికాసం పథకం కింద ప్రతి ఆవాసానికి త్రీఫేజ్ విద్యుత్ సరఫరా చేయడంతో పాటు గిరిజన రైతులకు బోరుబావులు, విద్యుత్ మోటార్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

ఇకనుండి అడవిని నరికితే బాధ్యులపై చర్యలు..

బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి నియోజక వర్గంలో పండుగ వాతవరణంలో గిరిజనులకు అటవీ హక్కు పత్రాల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. బోథ్ నియోజక వర్గంలోని 4,242 కుటుంబాలకు 9,956 ఎకరాల పోడుభూములకు పట్టాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని వివరించారు. అటవీ భూములకు హద్దులు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇకనుండి అడవిని నరికితే బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా ఫించన్ వంటి వినూత్న పథకాలను రాష్ట్రంలో విజయవంతంగా ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని వివరించారు. అనంతరం ఆయా కార్యక్రమాలలో కలెక్టర్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు అటవీ హక్కు పత్రాల పాస్ బుక్ లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి బోజారెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్ : గిరిజనులకు అండగా తెలంగాణ ప్రభుత్వం ఉంటుందని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 654 మందికి బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు చేతుల మీదుగా లబ్ధిదారులకు పోడు పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చాక సీఎం కేసీఆర్ గిరిజనులకు అండగా నిలుస్తూ, అన్ని రకాలుగా ఆదుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా ఆనాడు మావ నాటే మావ రాజ్ నినాదాన్ని నిజం చేసి గిరిజన గ్రామాలను గ్రామ పంచాయతీలుగా మార్చి వారి గ్రామంలో వారినే సర్పంచ్ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మల్లెపూల నర్సయ్య, మండల కన్వీనర్ రాజారాం, ఏఎంసి చైర్మెన్ రుక్మన్, సర్పంచ్ లావణ్య, ఎంపీటీసీ తిరుమల, బీసీ సెల్ అధ్యక్షులు అంకుష్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

నార్నూర్ : రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్ అని జెడ్పీ చైర్మెన్ జనార్ధన్ రాథోడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో గిరిజనులకు పోడు భూమి పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎ ప్రభుత్వంలో అందని పథకాలు, జరగని అభివృద్ధి పనులు బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరుగుతుందని అన్నారు. పుట్టిన పసి పిల్లల నుండి చనిపోయే వారి వరకు కూడా ప్రభుత్వ పథకాలు అమలులో ఉన్నాయని కొనియాడారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్‌ను ఆధరించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కనక మోతుబాయి, స్థానిక సర్పంచ్ గజానంద్ నాయక్, ఏఎంసీ వైస్ చైర్మెన్ తొడసం నాగోరావ్, పీఏసీఎస్ ఇన్‌చార్జి చైర్మెన్ సురేష్ ఆడే, ఎంపీటీసీ పరమేశ్వర్, జిల్లా సార్మెడి దుర్గు పటేల్, ఫ్యాక్స్ డైరెక్టర్ దుర్గే కాంతారావ్, మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బోథ్ : మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం గిరిజనులకు పోడుభూముల హక్కు పత్రాలను ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హక్కు పత్రాలను అందజేయాలని నిర్ణయించి, సీఎం కేసీఆర్ ప్రతి ఒక్కరికీ పట్టాల పంపిణీ ప్రారంభించారని అన్నారు. బోథ్ మండల కేంద్రంలోని ఆయా గ్రామాలకు చెందిన 582 మంది లబ్ధిదారులకు పోడు పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ రాజ్, మండల కన్వీనర్ నారాయణరెడ్డి, జెడ్పీటీసీ సంధ్యారాణి, ఎఎంసీ చైర్మెన్ రుక్మన్, వైస్ చైర్మెన్ సంజీవ్‌రెడ్డి, సర్పంచ్ సురేందర్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు తాహెర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

- 12,222 కుటుంబాలకు 31,683 ఎకరాల అర్హులైన గిరిజనులు



ఆదిలాబాద్‌టౌన్‌లో...



నార్నూర్‌లో...



బోథ్‌లో...

ప్రభుత్వాస్పత్రిని సీహెచ్‌సీకి మార్చాలి



నవతెలంగాణ-కడెం

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సిహెచ్‌సికి మార్చాలని, రెగ్యులర్ డాక్టర్‌ను నియమించాలని బుధవారం ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్ తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో 30 పడకలతో గదులు ఉన్నప్పటికీ పూర్తి స్థాయిలో డాక్టర్, సిబ్బంది లేరన్నారు. ఆసుపత్రిలో రెగ్యులర్ డాక్టర్ ఉదయం నుండి సాయంత్రం వరకు ఉండే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. మండలంలోని అనేక గ్రామాలలో గిజనులు, పేద ప్రజలు ఎక్కువ ఉన్నారని, అత్యవసరంగా పిహెచ్‌సికి వస్తే సమయానికి డాక్టర్ ఉండడం లేదని తెలిపారు. మందులు పూర్తి స్థాయిలో అందుబాటులో లేవన్నారు. సిహెచ్‌సిలో పుష్కలంగా గదులున్నాయని, అందుకని ఇక్కడికి మార్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ-ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు, ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య విలాస్, జిల్లా కోశాధికారి దుర్గం లింగన్న, నాయకులు సంతోష్, అంజి పాల్గొన్నారు.

గురుకులంలో యువ ఉత్సవ్ కార్యక్రమం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఆసిఫాబాద్‌లోని సాంఘీక సంక్షేమ గురుకు కళాశాలలో బుధవారం యువ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదిలాబాద్ డీవైఓ సుశీల్ బాబు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో వివిధ రకాల నైపుణ్యాలు పెరగడానికి ఇటువంటి కార్యక్రమాలు తోడ్పడతాయన్నారు. యువ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, పెయింటింగ్, ఫోటోగ్రఫీ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్, వైస్ ప్రిన్సిపాల్ ఉపేందర్, నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్లు యేలాగతి సుచిత్, సందీప్, నరేష్ పాల్గొన్నారు.

అర్హులైన ఆదివాసులకు పోడు పట్టాలు ఇవ్వాలి

నవతెలంగాణ-కోటపల్లి



మండలంలోని కొండంపేట గ్రామంలో ఆదివాసులు బుధవారం తమకు అటవీ హక్కు పత్రాలు రాకుండా ఆపినటువంటి అధికారుల దిష్టిబొమ్మను దహనం చేశారు. కొండం పేట గ్రామంలో 64 ఆదివాసి కుటుంబాలకు ఏ ఒక్కరికి కూడా పోడు పట్టాలు రాలేదని వెంటనే హక్కు పత్రాలు ఇవ్వాలని, సాగుభూమిలో ధర్నాలు, చేసి ర్యాలీ నిర్వహించి, దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్సీ చైర్మన్ నైతం మహేష్ మాట్లాడుతూ కొండంపేట గ్రామంలో నివసిస్తున్న 64 కుటుంబాల ఆదివాసులు గత 20 సంవత్సరాల నుంచి అటవీ భూమిని సాగు చేసుకుని అటవీ భూమి జీవనాధారాంగా బతుకుతున్నారని అన్నారు. వారికి అటవీ అధికారులే భూమి రాకుండా అడ్డుకున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్హులైన ఆదివాసి బిడ్డలకు పోడు పట్టాలు ఇవ్వాలని అన్నారు.

ట్రెజరీ శాఖ డీడీని కలిసిన అధ్యాపకులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లా ట్రెజరీ శాఖ నూతన డీడీగా బాధ్యతలు స్వీకరించిన హారికను పలు ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగానే కళాశాలల నూతన అధ్యాపకులు బుధవారం కలిసి ఆమెకు పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రేమ్ చందర్‌రెడ్డి, రమేష్, సూర్యకాంత్, శ్రీనివాస్, సుదర్శన్, ఉన్నారు.

నేడు సారంగాపూర్‌కు మంత్రి రాక

నవతెలంగాణ-సారంగాపూర్

మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి గురువారం మండలంలో పోడు హక్కుపత్రాలను అందించనున్నట్టు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాధవరావు ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అటవీ భూముల హక్కు పత్రాలు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు.

ఈనెల 9న పరీక్ష.. అందుబాటులో హాల్ టికెట్లు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

హైదరాబాద్ ఎస్సీ స్టడీ సర్కిల్ బంజార హిల్స్ ఆధ్వర్యంలో సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్‌కై ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 9న అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్టు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్టడీ సర్కిల్ డైరెక్టర్ డా.రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు హైదరాబాద్, సికింద్రాబాద్, నిజామాబాద్, వరంగల్‌లోని పరీక్ష కేంద్రాల్లో పరీక్ష ఉంటుందని తెలిపారు. కాగా బుధవారం నుండి డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.టీఎస్ స్టడీసర్కిల్.కో.ఇన్ సైట్‌లో హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చునని తెలియజేశారు. పూర్తి వివరాల కోసం 9494149416ను సంప్రదించాలని సూచించారు.

ఈటెలను కలిసిన జిల్లా నాయకులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మెన్‌గా నియమితులైన హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసినిరెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలో రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. ఆమె వెంట జిల్లా అధికార ప్రతినిధి శివయ్య, నాయకులు కేసీ భార్గవ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తు వివరాలను త్వరలోనే తెలియజేస్తాం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు విధి విధానాల వివరాలను త్వరలోనే తెలియజేస్తామని ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గృహలక్ష్మి పథకం కొరకు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం నుంచి విధివిధానాలు రాలేదని, దరఖాస్తు ఫారం నమూనా ప్రభుత్వం ప్రకటించిన తర్వాత ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలో ప్రకటన ద్వారా తెలియజేస్తామని, అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి అప్పటివరకు వేచి ఉండి సహకరించాలని కోరారు.

తెగిన తాత్కాలిక వంతెన

- అందవెల్లి వంతెన పూర్తి కాక అవస్థలు
- మళ్ళీ నిలిచిన రాకపోకలు

నవతెలంగాణ - కాగజ్‌నగర్ రూరల్



ఇటీవల కురిసిన భారీ వర్షం కారణంగా అందవెల్లి బ్రిడ్జి నిర్మాణం వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక వంతెన తెగిపోయింది. గత వర్షాకాలం కురిసిన భారీ వర్షాలకు కాగజ్‌నగర్ - దహేగాం ప్రధాన రహదారి మధ్యలో ఉన్న అందవెల్లి బ్రిడ్జి పిల్లర్ కోతకు గురై వంగిపోయింది. అనంతర కాలంలో గత అక్టోబర్ 19న బ్రిడ్జి నేలమట్టమైంది. దీంతో 60 గ్రామాలకు పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. ఆయా గ్రామాల నుండి కాగజ్ నగర్ పట్టణానికి వెళ్లే పాఠశాలల విద్యార్థులు, వ్యాపారస్తులు, దహేగం, భీమిని, తాండూరు మండలాల మీదుగా 60 కిలోమీటర్లు ప్రయాణించి కాగజ్‌నగర్ పట్టణానికి చేరుకోవాల్సి వచ్చింది. వాగు గుండా రాకపోకలకు గత నవంబర్ లో వాగుకు అడ్డంగా పైపులు, కంకర, మొరం వేసి తాత్కాలిక వంతెన ఏర్పాటు చేశారు. ప్రస్తుతం తాత్కాలిక వంతెన సైతం తెగిపోవడంతో మళ్లీ రాకపోకలు నిలిచి రాకపోకల కష్టాలు మొదటికొచ్చాయి. వంతెన తెగడంతో రాకపోకలకు ప్రమాదం పొంచి ఉంది. బుధవారం నుంచి రాకపోకలు నిలిచిపోయాయి. పైన కురిసిన భారీ వర్షాలతో పెద్దవాగు నీటి ఉధతి పెరగడంతో తాత్కాలిక వంతెన పైనుంచి నీరు ప్రవహించి ఒక్కసారిగా తెగిపోయింది. 60 గ్రామాల ప్రజలకు రాకపోకలకు మళ్లీ అంతరాయం ఏర్పడింది. సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అందవెల్లి బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టేందుకు ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లగా ప్రభుత్వం రూ. 13 కోట్లు మంజూరు చేసింది. బ్రిడ్జి నిర్మాణ పనులనుఫ్ వల్లభనేని కన్స్ట్రక్షన్ కంపెనీకి ప్రభుత్వం అప్పగించింది. కొన్ని నెలలుగా బ్రిడ్జి నిర్మాణ పనులు నడుస్తున్నాయి. ఆధునిక సాంకేతిక కాలంలోనూ వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టడానికి కాలం సాగదీస్తుండడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే నిర్మాణ పనులు ఆలస్యమవుతున్నాయని అంటున్నారు. బ్రిడ్జి నిర్మాణం పనులు నత్త నడకన సాగుతున్నాయని, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం ఫలితంగా తాము చుట్టూ తిరిగి ప్రయాణం చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నేటి నుంచి పంచాయతీ కార్మికుల సమ్మె



కాగజ్‌నగర్ రూరల్‌లో...

నవతెలంగాణ - కాగజ్‌నగర్ రూరల్

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు గురువారం నుంచి సమ్మె చేపట్టనున్నట్టు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ముంజం ఆనంద్‌కుమార్ తెలిపారు. బుధవారం ఇన్‌చార్జి ఎంపీడీఓ గౌరీ శంకర్‌కు పంచాయతీ కార్మికులతో కలిసి సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో వివిధ కేటగిరీల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, పంచాయతీ కార్మికులకు జీఓ నెం.60 ప్రకారం వేతనాల పెంపు, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె చేస్తామని, ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు బోరం రమేష్, చేన్‌రావు, కమిటీ సభ్యులు మహేష్, కుమార్, విజయ్, ధర్మయ్య, టి.రాజ్‌కుమార్, సురేందర్, పెద్ది సాయి, రాములు, నగేష్, పి జనార్దన్ పాల్గొన్నారు.

కెరమెరి : నేటి నుండి ప్రారంభించే జీపీ కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని జీపీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డల వెంకటేశం అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె వాల్‌పోస్టర్లను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలోని జీపీ కార్మికులందరు సమ్మెలో పాల్గొనాలని సూచించారు. గ్రామ పంచాయతీ కార్మికులు తమ డిమాండ్ల సాధనకు సంఘటితం కావాల్సిన అవసరముందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుసుల్ల సంతోష్, పార్ల స్వామి, నగేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రెబ్బెన : పంచాయతీ కార్మికులు బుధవారం మండలంలోని సర్పంచ్‌లకు, కార్యదర్శులకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు చాలీచాలని వేతనాలు తీసుకుంటూ శ్రమదోపిడీకి గురవుతున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని గ్రామ పంచాయతీ కార్మికులు ఐక్యంగా సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి దుర్గం వెంకటేష్, బీఆర్ఎస్‌కేవీ జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్, జేఏసీ నాయకులు రమేష్, శంకర్, దేవాజీ, లక్ష్మణ్, సీపీఐ వార్డుమెంబర్ దుర్గం తిరుపతి పాల్గొన్నారు.

నార్నూర్ : సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికులు బుధవారం ఎంపీడీఓ కావల రమేష్‌కు వినతిపత్రం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించకపోవడంతో ఈ నెల 6 నుండి సమ్మె నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. కార్మికులందరికీ కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని ప్రమాద బీమా రూ.10లక్షలు చెల్లించాలని, 60 సంవత్సరాలు నిండిన వారికి ఐదు లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తూ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘాలను కలుపుకొని జూలై 6 నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలోకి వెళ్తారని తెలియజేశారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ కార్మికులు బానయ్య, బాపురావు, కొద్దు, జాదవ్ జ్ఞానేశ్వర్, అరవింద్, అమృత్, దినేష్, సంతోష్ పాల్గొన్నారు.



కెరమెరిలో...